తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
సోమవారం
13 అక్టోబర్ 2025
పేజీలు : 10
Follow :



## ధూం.. ధాం..
# అనుమతి తప్పనిసరి



● జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు



మెదక్ జిల్లా బ్యూరో అక్టోబర్ 12 (జనం సాక్షి): దీపావళి పండుగ సందర్భంగా మెదక్ జిల్లా పరిధిలో తాత్కాలిక టపాకాయల దుకాణాలు నెలకొల్పదలచిన వ్యాపారులు తమ తమ సంబంధిత సబ్ డివిజనల్ పోలీస్ అధికారి కార్యాలయంలో ధరఖాస్తు చేసుకొని ముందస్తుగా అనుమతి పొందవలసిందిగా జిల్లా పోలీస్ అధికారి డీ.వి. శ్రీనివాసరావు తెలిపారు. దీనికి సంబంధించిన ఇతర వివరాలు మరియు మార్గదర్శకాలు కోసం సంబంధిత సబ్ డివిజనల్ పోలీస్ అధికారిని సంప్రదించవలసిందిగా కోరారు.అలాగే ఎటువంటి అనుమతి లేకుండా టపాకాయల దుకాణాలు నెలకొల్పిన వారు పట్ల ఎక్స్‌ప్లోసివ్ యాక్ట్ 1884 మరియు రూల్స్ -1933 (సవరణ 2008) ప్రకారం కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు.



మెయిన్‌లో..

## నడకతో సంపూర్ణ ఆరోగ్యం

## శాంతి భద్రతలే ధ్యేయం

2





జిల్లా ఎస్పీ శ్రీమతి డి. జానకి, ఐపీఎస్
అర్ధరాత్రి స్వయంగా వాహన తనిఖీ
అనుమానాస్పద వ్యక్తుల ఆరా



### టపాకాయల దుకాణాదారులు తప్పక పాటించవలసిన నిబంధనలు

టపాకాయల దుకాణాలు ఖాళీ ప్రదేశాలలో మాత్రమే నెలకొల్పాలి.
ఆ ప్రదేశానికి సంబంధించి ఎన్ఓసి సర్టిఫికేట్ తప్పనిసరిగా పొందాలి.
ఒక క్లస్టర్లో 50 షాపులకు మించరాదు.
జనసంచారం ఎక్కువగా ఉండే ప్రదేశాలలో, కళ్యాణ మండపాలు లేదా సమావేశ కేంద్రాలలో టపాకాయల షాపులు ఏర్పాటు చేయరాదు.
తాత్కాలిక టపాకాయల షాపుల్లో అగ్నికి సంబంధించిన భద్రతా చర్యలు తప్పనిసరిగా తీసుకోవాలి.
పూర్తి వివరాలతో కూడిన దరఖాస్తును సంబంధిత డీస్పీ కార్యాలయంలో సమర్పించాలి.

● అప్పు కట్టి

## ఓట్లు అడగండి

ఫ్రీ బస్సు పేరుతో మహిళలకు రాయితీ... పురుషుల నిలువు దోపిడీ
వనపర్తి మండలంలో జోరుగా బాకీ కార్డుల పంపిణీ
వనపర్తి 31 వ వార్డులో కాంగ్రెస్ బాకీ కార్డు ప్రచారం
కాంగ్రెస్ తప్పుడు హామీల పై ప్రజల్లో వ్యతిరేకత
బిఆర్ఎస్ పార్టీ నాయకులు షేక్ జహంగీర్, కే.మాణిక్యం

2




# జోరుగా ఇసుక, మట్టి మాఫియా!

### నడిగడ్డలో ఇసుక మాఫియా, మట్టి మాఫియాను అరికట్టాలి

- గద్వాల, గట్టు, రాజోలి, అలంపూర్, ఉండవెల్లి, తుమ్మిల్ల, తనగలగట్టు లో..
- కోట్ల రూపాయల ప్రభుత్వ ఖజానాను గండి కొడుతున్నారు
- అరికట్టకపోతే భీమ్ ఆర్మీ ఉద్యమం చేస్తుంది
- భీమ్ ఆర్మీ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఇంచార్జి మాచర్ల ప్రకాష్
- భీమ్ ఆర్మీ జిల్లా ఉపాధ్యక్షులు పుట్ట ప్రసాద్
- ఎం ఎస్ ఎస్ జిల్లా అధ్యక్షులు ఎదుల నాగరాజు, ఉపాధ్యక్షులు నూనె ఎర్రన్న

2



## అభివృద్ధి పనులను పరిశీలించిన మంత్రి



మక్తల్, అక్టోబర్ 12 (జనంసాక్షి) : మక్తల్ నియోజకవర్గంలో మంత్రి వాకిటి శ్రీహరి పర్యటించారు. నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు. నగరంలో నిర్మిస్తున్న 150 పడకల ఆసుపత్రిని మంత్రి సందర్శించారు. 42 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న ఆసుపత్రిని త్వరలో అందుబాటులోకి తెస్తామన్నారు. ఆసుపత్రి నిర్మాణ నాణ్యతను పరిశీలించి ఇంజనీర్లకు తగు సూచనలు చేశారు. పనులు వేగవంతం అయ్యేలా చూడాలని ఇంజనీర్లను మంత్రి ఆదేశించారు. అలాగే నగరం నడిబొడ్డున ఉన్న పడమటి ఆంజనేయస్వామి కోనేరును మంత్రి సందర్శించారు. కోనేరు పునర్నిర్మాణం పై అధికారులకు తగు సూచనలు చేశారు. నియోజకవర్గంలో పలు వివాహ శుభకార్యాలకు హాజరై నూతన వధూవరులను మంత్రి ఆశీర్వదించారు.

## బాలుర వసతి గృహం తనిఖీ చేసిన రెవెన్యూ అదనపు కలెక్టర్



మహబూబ్ నగర్ బ్యూరో 12(జనం సాక్షి ) : రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ మహబూబ్ నగర్ జిల్లా కేంద్రం లో షెడ్యూల్డ్ తెగలు బాలుర కళాశాల వసతి గృహ జిల్లా కేంద్రంలో మెట్టు గడ్డ లో గల షెడ్యూల్డ్ తెగలు బాలుర కళాశాల వసతి గృహం మరియు వెంకటేశ్వర కాలనీలో ఉన్నషెడ్యూల్ కులాలు బాలుర వసతి గృహంను ఆయన తనిఖీ చేశారు.వసతి గృహాలు టిఫిన్ చేస్తున్న విద్యార్థులతో మాట్లాడారు, టిఫిన్ లొ చట్నీ లో నీరు ఎక్కువ వేసి పలుచగా చేయడంతో హాస్టల్ వార్డెన్ కు మెమో జారీ చేయాలని షెడ్యూల్డ్ కులాలాల అభివృద్ధి అధికారిణి ని ఆదేశించారు.

## శాంతి భద్రతలే ధ్యేయం

మహబూబ్ నగర్ బ్యూరో 12(జనం సాక్షి ):మహబూబ్‌నగర్ పట్టణంలో శనివారం నాడు అర్ధరాత్రి జిల్లా పోలీసు అధికారి డి. జానకి, స్వయంగా వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమెతో పాటు రూరల్ సీఐ గాంధీ నాయక్ పాల్గొని ప్రధాన రహదారులు, ముఖ్య కూడళ్ల వద్ద అనుమానాస్పద వాహనాలు, వ్యక్తులపై దృష్టి సారించారు. ఈ సందర్భంలో ఎస్పీ మాట్లాడుతూ "జిల్లాలో శాంతి భద్రతలను కాపాడడమే మా ముఖ్య ధ్యేయం. ప్రజల రక్షణ కోసం పోలీసులు నిరంతరం అప్రమత్తంగా ఉంటున్నారు. అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలపై కఠినంగా చర్యలు తీసుకుంటాం. ముఖ్యంగా రాత్రివేళల్లో పోలీసులు పహారా బలపరిచారు. ప్రజలు కూడా పోలీసులకు సహకరించి, అనుమానాస్పద కదలికలు గమనించిన వెంటనే డయల్ 100 ద్వారా సమాచారం ఇవ్వాలని కోరుతున్నాను" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ గాంధీ నాయక్ మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



## నేడు ప్రజావాణి యధావిధిగా

వనపర్తి బ్యూరో అక్టోబర్ 11 జనం సాక్షి : ప్రజా సమస్యల పరిష్కారం కోసం కలెక్టరేట్లో ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని ఈనెల 13 నుంచి యధావిధిగా నిర్వహించనున్నట్టు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి నేడొక తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉండటం వల్ల తాత్కాలికంగా గత వారం ప్రజావాణి కార్యక్రమాన్ని వాయిదా వేయాల్సి వచ్చిందని.. ప్రస్తుతం స్థానిక ఎన్నికల నిర్వహణ ప్రక్రియ నిలిచిపోయినందున, ప్రజావాణి కార్యక్రమాన్ని తిరిగి యధావిధిగా ప్రారంభిస్తున్నట్టు తెలిపారు. ప్రజలు తమ సమస్యలపై దరఖాస్తులను సమర్పించవచ్చని తెలిపారు.

## వీధి కుక్క దాడి.. బాలుడికి తీవ్రగాయాలు



చారకొండ, సెప్టెంబర్ 12 (జనంసాక్షి) వీధి కుక్క దాడిలో ఓ బాలుడికి తీవ్రగాయాలయ్యాయి. ఈ ఘటన చారకొండ మండల కేంద్రంలో అగ్రహారం తండాలో చోటుచేసుకుంది. నేనావత్ జగన్ కుమారుడు నేనావత్ వర్షిత్ (6) మండల కేంద్రంలో ప్రైవేటు పాఠశాలలో చదువుకుంటున్నాడు. ఆదివారం సెలవు ఉండడంతో ఇంటి దగ్గర ఆడుకుంటుండగా అటువైపుగా వస్తున్న కుక్క వెంబండించి కిందపడేసి బాలుడి పై దాడి చేసి ఐదు చోట్ల కొరికింది.గమనించిన స్థానికులు బాలుడిని కాపాడి కుటుంబసభ్యులకు సమాచారం అందించారు.అనంతరం ఆస్పత్రిలో చేర్పించారు.ఇటీవల అగ్రహారం తండాలో కుక్కల బెడద ఎక్కువైందని,రాత్రి పూట బయటికి వెళ్లాలంటేనే భయంగా ఉందని గ్రామస్తులు వాపోతున్నారు. పంచాయతీ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# అప్పు కట్టి ఓట్లు అడగండి



**వనపర్తి టౌన్, వనపర్తి, అక్టోబర్ 12 జనంసాక్షి**

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలతో పాటు 66 అబద్ధాలు మోసాల పైన వనపర్తి జిల్లా కేంద్రంలో మాజీ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆదేశాల మేరకు నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో వనపర్తి పట్టణ మున్సిపాలిటీలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు కార్యకర్తలు నాయకులు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీ బాకీ కార్డు లో ఉన్న బాకీ ని తెలంగాణ ప్రజలకు తీర్చి ఓట్లు అడగాలని కోరుతూ వనపర్తి పట్టణ మున్సిపాలిటీలోని 31 వ వార్డు టిఆర్ఎస్ పార్టీ నాయకుడు షేక్ జహంగీర్ ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం కొనసాగింది. ఆయన ఆధ్వర్యంలో కొనసాగిన ఈ ప్రచారంలో ఇంటింటా ప్రజలు టిఆర్ఎస్ పార్టీ కి ప్రజల బ్రహ్మరథం పట్టారు. ముఖ్యంగా మాయ మాటలు చెప్పి చేతకాని హామీలు ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని అందుకే ఇచ్చిన హామీలు అమలు కావడంలేదని టిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రజలకు బలంగా చెప్పడం జరిగింది. అయినప్పటికీ ప్రజలు టిఆర్ఎస్ పార్టీ నాయకుల ప్రచారానికి మద్దతు పలుకుతూ 31 వ వార్డు బసవన్న గడ్డ ప్రాంతంలో టిఆర్ఎస్ పార్టీ నాయకుడు షేక్ జహంగీర్ చేపట్టిన బాకీ కార్డు కార్యక్రమానికి అపూర్వస్మందరం లభించింది. టిఆర్ఎస్ ప్రభుత్వంలో ఎక్కడ చూసినా అభివృద్ధి కనిపించిందని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ కార్యాలయాలు, ప్రభుత్వ ఉద్యోగాలు రైతు బంధు పథకం కింద రైతులకు మాట తప్పకుండా ఐదువేల రూపాయలు ఇచ్చిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు మాత్రమే దక్కిందని పేర్కొన్నారు, రైతు బంధు పథకం తో పాటు రైతులు ఏ విధంగా చనిపోయిన కూడా ఐదు లక్షల రూపాయలను వెంటనే రైతుల అకౌంట్లో జమ చేసిన ఏకైక వ్యక్తిగా ప్రపంచ దేశాలలోని తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి టిఆర్ఎస్ పార్టీ అధినేత కెసిఆర్ కు దక్కిందని ఈ సందర్భంగా షేక్ జాంగిర్ 31 వ వార్డు ప్రజలకు వివరిస్తూ ప్రచారాన్ని ముమ్మరంగా కొనసాగించారు, ఈ మధ్యకాలంలో వనపర్తి నియోజకవర్గం లో అభివృద్ధి శూన్యం అయినప్పటికీ మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి పైన ఎమ్మెల్యే చేస్తున్న ఆరోపణలను ఆయన తిప్పికొడుతూ ఎమ్మెల్యే చేసిన పనులను ప్రజలకు వివరించారు. ఎక్కడ ఏమి పని చేశాడు ఎమ్మెల్యే చెప్పాలని ప్రజలను ఆయన ప్రశ్నించారు. గతంలోనే జరిగిన అభివృద్ధి కనిపిస్తుంది తప్ప కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 22 నెలల కాలం గడిచినా కూడా ఎక్కడ ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టలేదని ఆయన 31 వ వార్డు ప్రజలకు వివరించారు, ఇప్పటికైనా ప్రజలు గమనించి మోసకారి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఇంటికి పంపాలని వచ్చేది తెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్ పార్టీ ప్రభంజనం స్థానిక ఎన్నికలతో పాటు సార్వత్రిక ఎన్నికల్లో కూడా 2029 లో తెలంగాణలో టిఆర్ఎస్ జెండా ఎగరవేస్తామని భీమా వ్యక్తం చేశారు, మాయమాటలకు స్వస్తి పలికి ప్రజలు రాబోయే స్థానిక ఎన్నికల్లో మున్సిపాలిటీ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి నాయకత్వాన్ని బలపరచాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు.



బాకీ కార్డుల పంపిణి తో కాంగ్రెస్ పార్టీ గుండెల్లో గుబులు మొదలైందని టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కే మాణిక్యం అన్నారు. వనపర్తి మండలం పెద్దగూడెం, కడుకుంట్ల గ్రామాలలో మండల పార్టీ అధ్యక్షులు కే.మాణిక్యం ఆధ్వర్యములో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు బాకాయి పడ్డ రూపాయలను వివరిస్తూ బాకీ కార్డుల పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్,మాణిక్యం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి అలవికాని హామీలతో గ్యారంటీ కార్డులు పంచి అధికారంలోకి వచ్చిన 100రోజులలో అమలు చేస్తామని మోసం చేసిందని దుయ్యబట్టారు. స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ఓట్లకోసం వచ్చే కాంగ్రెస్ నాయకులను,మహిళలకు బకాయి పడ్డ,50000,వృద్ధులకు,వికలాంగులకు 44000,రైతులకు ఎకరానికి బరోసా 76000,కళ్యాణ లక్ష్మీ తులం బంగారం,నిరుద్యోగులకు 2లక్షల ఉద్యోగాలు విద్యార్థులకు విద్యా బరోసా విద్యార్థినులకు స్కూటీలు,ధాన్యానికి బోనస్,ఆటో కార్మికులకు బకాయి పడ్డ 30000 ఇవ్వాలని ప్రజలు డిమాండ్ చేయాలని పిలుపునిచ్చారు.మహిళకు ఫ్రీ బస్సు పేరుతో మహిళలకు రాయితీ ఇచ్చినట్టే ఇచ్చి ఛార్జీల పెంపుతో పురుషులను నిలువు దోపిడి చేస్తుందని విమర్శించారు.ఈ కార్యక్రమములో గ్రామ పార్టీ అధ్యక్షులు కే.అశోక్, కొండన్న, లక్ష్మీకాంత్ రెడ్డి ,కడుకుంట్ల నుండి సువర్ణ.శ్రీనివాసులు,శివన్న, హరితా బాలకృష్ణ, చిన్నారెడ్డి,అంజి,మనీష్ మండల నాయకులు రఘువర్ధన్ రెడ్డి,ధర్మానాయక్,మాధవ్ రెడ్డి,నాగవరం. నరేష్,మహేశ్వర్ రెడ్డి, చిట్యాల . రాము, సుదర్శన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## జోరుగా ఇసుక మట్టి మాఫియా

గద్వాల నడిగడ్డ, అక్టోబర్ 11 (జనం సాక్షి) : జోగులాంబ గద్వాల జిల్లాలో ఇసుక మాఫియ, మట్టి మాఫియాను అరికట్టాలనీ కోట్ల రూపాయల అక్రమంగా సంపాదిస్తూ ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్నారని గద్వాల, గట్టు, రాజోలి, అలంపూర్, ఉండవెల్లి, తుమ్మిల్ల, తనగలగట్టు లో జోరుగా ఇసుక మట్టి మాఫియా జరుగుతుందని అధికారులు నాయకుల అండదండలతోనే ఇవన్నీ జరుగుతున్నాయని భీమ్ ఆర్మీ ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ఇంచార్జ్ మాచర్ల ప్రకాష్ అన్నారు. మైనింగ్ డిపార్ట్మెంట్ లో ఎలాంటి అనుమతులు లేకుండా ఎలాంటి రాయల్టీ కట్టకుండా ఇసుక మట్టి అక్రమ రవాణా జరుగుతుందనీ అన్నారు. అధికారులు అక్రమదారులు కుమ్మక్కై కోట్ల రూపాయలు సంపాదిస్తున్నారని అన్నారు.సీసీ కెమెరాలు కావాలని తొలగించరానీ అన్నారు. మండల కేంద్రమైన రాజోలిలో రాత్రివేళల్లో టిప్పర్ల ద్వారా అక్రమ ఇసుక రవాణా, ఇసుక నిల్వలు విస్తృతంగా జరుగుతున్నాయి,తుంగభద్ర నది తీరాన గంగమ్మ గుడి సమీపంలో, అలాగే పాత రాజోలి కోటవీధి బావి దగ్గర వేపచెట్టు పక్కన టిప్పర్ల ద్వారా తెచ్చిన ఇసుకను అక్రమంగా నిల్వ చేస్తున్నారనీ, ఈ అక్రమ ఇసుక వ్యాపారానికి



కొంతమంది రాజకీయ నాయకులు, అవినీతిపరులైన అధికారులు అండగా ఉన్నారని తెలుస్తోందనీ,ఈ అవినీతి కారణంగా ప్రభుత్వం కోట్ల రూపాయల ఆదాయం కోల్పోతోందనీ,ప్రజల నిధులు కొంతమందికే లాభం చేకూరేలా ఇసుక మాఫియా గుంపులు చెలరేగుతున్నాయనీ, ప్రతిరోజు రాత్రి ఈ టిప్పర్లు రోడ్లపై తిరుగుతుంటే, సాధారణ ప్రజలు నిశ్శబ్దంగా చూస్తున్నారనీ, అధికారులు చర్యలు తీసుకోకపోవడం వల్ల ప్రజా నమ్మకం దెబ్బతింటోందనీ, మనం మౌనంగా ఉంటే నదులు ఎండిపోతాయనీ, భవిష్యత్ తరాలకు ఇసుకే ఉండదనీ,ప్రజలు చైతన్యంగా ముందుకు రావాలనీ, ఇసుక,మట్టి మాఫియాపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మాఫియాను సీసీ కెమెరాలు,చెక్ పోస్టులు పెట్టాలని భీమ్ ఆర్మీ డిమాండ్ చేస్తుందని వారన్నారు.

## బిసిలను బకరా చేస్తున్న కాంగ్రెస్



నారాయణపేట జిల్లా ప్రతినిధి,(జనం సాక్షి): వెనుకబడిన తరగతుల వారికి విద్యా,ఉద్యోగాలు,రాజకీయ రిజర్వేషన్లు 42 శాతం కల్పిస్తామని అది చట్ట రూపం దాల్చకుండ బిసి లను కాంగ్రెస్ ప్రభుత్వం బలికా బకరా చేస్తున్నదని నారాయణపేట మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందు నామాజీ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.బిసిల కు 42శాతం రిజర్వేషన్లు కోర్టు కొట్టి వేయడంతో కాంగ్రెస్ అసలు రంగు బయట పడిందని అన్నారు.ఆపార్టీకి మోసం చేయడమే అలవాటు తప్పా చిత్తశుద్ధి లేదని మండి పడ్డారు.కాంగ్రెస్ పార్టీ గతంలో మత పరమైన ఓటు రాజకీ యాలు చేస్తూ మతాల మధ్య చిచ్చు పెట్టిందని ఇప్పుడు బిసి రిజర్వేషన్ల ముసుగులో కులాల మధ్య చిచ్చు పెడుతు న్నదని విమర్శించారు.కానీ బీసిల పై కాంగ్రెస్ పార్టీకి ఏమాత్రం ప్రేమ చిత్తశుద్ధి లేదని అన్నారు.కపట ప్రేమ వలకబోస్తు 42శాతం బిసి రిజర్వేషన్ల పేరుతో బిసిలను మోసం చేసిందని అన్నారు. బిసి రిజర్వేషన్ల పట్ల కాంగ్రెస్ పార్టీ కి ఎలాంటి చిత్తశుద్ధి లేదని జి ఓ 9 నీ కోర్టు కొట్టి వేయడంతో మరోసారి మోసం బయటపడిందని అన్నా రు.నిజంగా బిసిలకు రిజర్వే షన్లు కల్పించాలని చిత్తశుద్ధి ఉంటే పకడ్బందీగా చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు.అసెంబ్లీ తీర్మానం చేసి గవర్నర్ కు పంపిన బిల్లు పై గడువు ముగియకుండా గవర్నర్ నిర్ణయం కోసం ఎదు రు చూడకుండా 42 శాతం బిసి రిజర్వేషన్లను ఎలా ప్రక టిస్తారని ప్రశ్నించారు.అంతే కాకుండా కులగణన వివరా లు కోర్టులో ప్రవేశ పెట్టకపో వడం మోసమేనని అన్నారు.ఎలాగో ఎవరైనా కోర్టుకు వెళతారు జి ఓ ను కోర్టు కొట్టి వేస్తే నెపాన్ని ఇతరులపై నెట్టా లనే కాంగ్రెస్ కుట్ర స్పష్టంగా కనిపిస్తుందన్నారు.కోర్టు కొట్టి వేయడంతో కాంగ్రెస్ బండా రం బయట పడడంతో నెపా న్ని విపక్షాలపైకి నెడుతున్నా రు అనిమండిపడ్డారు.ప్రజలు కాంగ్రెస్ కుటిల రాజకీయా లను తిప్పికొట్టి బుద్ధి చెప్పా లని కోరారు.

# జాజాపూర్ లో ఘనంగా ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలు

– అడుగడుగునా పూలు చల్లి నీరాజనాలు

**నారాయణపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 12 (జనంసాక్షి):** నారాయణపేట మండలం జాజాపూర్‌లో ఆదివారం ఆర్ ఎస్ ఎస్ శతాబ్ది ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పూర్తి గణవేష్ తో వందలాది మంది కార్యకర్తలు పతసంచలన్(శోభాయాత్ర): పుర వీధుల్లో నిర్వహించా రు. శోభా యాత్రలో సంఘ కార్యకర్తలపై మహిళలు, వివిధ సంఘాల కార్యార్తలు పూలు చల్లి ఘన స్వాగతం పలికారు. అనంతరం పాఠశాల మైదానంలో జరిగిన కార్యక్రమంలో వక్తలు మార్గ నిర్దేశనం చేస్తూ దేశంలో సమరసత భావన నెలకొ ల్పడమే సంఘం ప్రధాన లక్ష్యం అన్నారు. వ్యక్తి నిర్మాణం ద్వారా దేశ నిర్మాణం చేయడమే ఆర్ఎస్ఎస్ లక్ష్యమని పేర్కొన్నారు. 1925లో ప్రారంభమై నేడు దేశవ్యాప్తంగా విస్తృత శాఖలతో, విభిన్న రంగాలలో దేశభక్తి పూరిత, హిందుత్వ ఆధార సంస్థలతో ప్రపంచంలోని అనేక దేశాలలో పనిచేస్తుందని చెప్పారు. హిందువులలో ఐక్యతను శాఖ ఆధారంగా సంఘము పెంపొందిస్తుందని పేర్కొన్నారు. హిందుత్వం జీవన విధానం, విశ్వశాంతికి ఆధారం, ప్రపంచం లోని వివిధ



మతాలను సమన్వయపరిచే సనాతన జీవన విలువలు హిందు త్వంలో ఉన్నాయని వివరించారు. దేశ అభివృద్ధి కొరకు హిందువులు పంచ పరివర్తన కోసం పాటుపడాలని సూచించారు. ఆర్ఎస్ఎస్ జన్మ శతాబ్దిలో భాగంగా రాబోయే రోజులలో ఇంటింటి జనజాగరణ చేపట్టబోతుందని తెలిపారు.

# డిసిసి అధ్యక్ష పదవికి దరఖాస్తు చేసుకోండి

## ఏఐసిసి పరిశీలకుడు నారాయణ స్వామి




**మహబూబ్ నగర్ బ్యూరో 12(జనంసాక్షి):** జిల్లా కాంగ్రెస్ పార్టీ (డిసిసి) కొత్త అధ్యక్షుడి ఎంపిక కోసం అభిప్రాయాలు సేకరించేందుకు మహబూబ్ నగర్ జిల్లాకు వచ్చామని ఆసక్తి గల వారు ఎవరైనా డిసిసి అధ్యక్ష పదవికి దరఖాస్తు చేసుకోవచ్చు అని ఏఐసిసి పరిశీలకుడు ఎమ్మెల్సీ నారాయణ స్వామి గారు తెలిపారు. సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఆదివారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, డిసిసి అధ్యక్షులు, దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి తో కలిసి పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో మూడురోజుల పాటు అందుబాటులో ఉంటానని నియోజక వర్గాల వారిగా, బ్లాక్ వారిగా నాయకుల, కార్యకర్తల అభిప్రాయాలను సేకరించి ఈ నెల 22 న ఏఐసిసి కి నివేదిక అందిస్తామని ఆయన తెలిపారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు తమ దరఖాస్తులను ఈనెల 20 వ తేదీ వరకు ఇవ్వాలని ఆయన సూచించారు. దరఖాస్తులను ప్రతి జిల్లా నుంచి 6 మంది పేర్లను ఏఐసిసి కి పంపిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పిసిసి అబ్జర్వర్స్ శ్రీ గణేష్, బెట్టు సాయి, ఉజ్మ షకీర ఓబేదుల్లా కొత్వాల్, సంజీవ్ ముదిరాజ్, హర్షవర్ధన్ రెడ్డి, జహీర్ లక్ష్మణ్ యాదవ్, బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, స్వర్ణ సుధాకర్ రెడ్డి, జీవన్ రెడ్డి , వినోద్ కుమార్, మారేపల్లి సురేందర్ రెడ్డి, వసంత, సిరాజ్ ఖాద్రీ ,, సాయి బాబా, పాల్గొన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**నర్సాపూర్, అక్టోబర్ 12 (జనంసాక్షి):** నర్సాపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 1987–88 పదవ తరగతి విద్యార్థుల పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం నాడు ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని నర్సాపూర్‌లోని ఎస్.ఆర్. కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పాత జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ ఆనందంగా గడిపారు. గురువులకు ఘన సన్మానం చేసి, వారి సేవలను స్మరించు కున్నారు. గురువులు విద్యార్థుల ప్రేమాభిమానాలకు కృతజ్ఞతలు తెలిపారు. పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ, “మన అందరం మళ్లీ కలుసుకోవడం ఎంతో సంతోషంగా ఉంది. ఇలాంటి సమావేశాలు మన బంధాలను మరింత బలపరు స్తాయి” అని అన్నారు. భవిష్యత్తులో ప్రతి సంవత్సరం ఈ కార్యక్రమాన్ని కొనసాగిం చాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో పలు పూర్వ విద్యార్థులు, గురువులు, పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి పలువురు ఆర్థిక సహాయం



**నంగునూర్ , అక్టోబర్ 12 (జనంసాక్షి):** నంగునూరు మండలం తిమ్మాయి పల్లి గ్రామంలో శనివారం రోజు తాటోజీ సూరమ్మ అనారోగ్యంతో మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు 5000 రూపాయలు ఆర్థిక సహాయం కార్యకర్తల ద్వారా అందించడం జరిగింది. అదేవిధంగా గ్రామ మాజీ సర్పంచులు ఎలా లత కృష్ణ 4000 , మల్యాల నర్సింలు 3000 , గ్రామ నాయకులు, చేర్యాల రాజు 5000, చల్లారం రాజశేఖర్ రెడ్డి 2500, పలువురు మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. ఈ ఈ కార్యక్రమంలో గ్రామస్తులు , పాల్గొన్నారు.

# ఘనంగా మండల ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**ఉర్కొండ అక్టోబర్ 12, (జనంసాక్షి):** ఉర్కొండ మండలం ఏర్పడి 10 సంవత్సరాలలో అడుగుపెడుతున్న సందర్భంలో మండల ఆవిర్భావ దినోత్సవం వేడుకలు నవభారతి అసోసియేషన్ అధ్యక్షులు మాజీ సర్పంచ్ మ్యాకల శ్రీనివాసులు ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి హాజరయ్యారు. సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన వెంటనే పరిపాలన సౌలభ్యం కొరకు కొత్త మండలాల ఏర్పాటు కొరకు ఆనాటి రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ , మాజీ మంత్రి చర్లకోల లక్ష్మారెడ్డి మండల ఏర్పాటుకు సహకరించారని , మండల ఏర్పాటులో అన్ని రాజకీయ పార్టీలు, ఉద్యమకారులు, అనేక సంఘాలు కలిసి మండల ఏర్పాటను సాధించుకున్నామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ఆవిర్భావ మెమొంటోళ్లను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

# గ్రూప్1విజేతకు సన్మానం చేసిన పూర్వ విద్యార్థులు

**మల్దకల్అక్టోబర్ 12 (జనంసాక్షి) :** మల్దకల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1988–89టెన్త్ బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో పూర్వ విద్యార్థి కుర్తి రావుల చెరువు గ్రామానికి చెందిన సుధాకర్ కుమారుడు రాణా ప్రతాప్ గ్రూప్1లో ర్యాంక్ సాధించి అసిస్టెంట్ అడిట్



ఆఫీసర్ గా వనపర్తిలో ఉద్యోగం రావడం పట్ల ఆదివారం 1988బి89బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమానికి పురంధర్ కుమార్, నరసింహారెడ్డి, నర్సిం లు, వెంకటేశ్వర్ రెడ్డి, ఆనందరాజ్, ఖాజావలి, రామకృష్ణ గౌడ్, వెంకటకృష్ణ, వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పాండిచ్చేరి మాజీ ముఖ్యమంత్రి నారాయణ స్వామిని కలిసిన కాంగ్రెస్ నాయకులు



**వెల్దండ అక్టోబర్ 12 (జనంసాక్షి) :** నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ డిసిసి నూతన అధ్యక్ష ఎన్నికల్లో భాగంగా ఆదివారం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏఐసీసీ పరిశీలకుడు, పాండిచ్చేరి మాజీ ముఖ్యమంత్రి నారాయణస్వామి ని వెల్దండ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చంతో అభినందించారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కాయితి. విజయ్ కుమార్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు మోతిలాల్, కిసాన్ సెల్ అధ్యక్షుడు పర్వత్ రెడ్డి, జిల్లా సేవాదళ్ ఉపాధ్యక్షులు కొయ్యల పుల్లయ్య, తక్కళ్ళపల్లి. శేఖర్, కదారి శ్రీనివాస్ యాదవ్ పాండు నాయక్, రమేష్ నాయక్ పాల్గొన్నారు.

# ఘనంగా ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలు

**మల్దకల్ అక్టోబర్ 12 (జనంసాక్షి):** మండల కేంద్రంలోనిఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా ఆదివారం అయిజ ఖండ మల్దకల్ మండల కేంద్రంలో పదసంచాలన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ మార్చ్ శ్రీ స్వయంభుః లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయం దగ్గర ప్రారంభమై మల్దకల్ పుర వీధులు దశమి కట్ట, పాత యూనియన్ బ్యాంక్, పాత, కొత్త బస్టాండ్ గుండా సాగి తిమ్మప్ప స్వామి గుడి వరకు చేరింది. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ శతాబ్ది వక్త విభాగ్ శారీరక్ ప్రముఖ్ భోగరాజు రాము మాట్లాడుతూ శతాబ్ది సందర్భంగా పంచ పరివర్తనా విషయాలు అయిన సామాజిక సమరసత, కుటుంబ ప్రబోధన్, పర్యావరణం, స్వదేశీ – స్వాభిమానం, పౌర విధుల ఆధారంగా స్వయంసేవకులు సంఘ కార్యాన్ని ముందుకు తీసుకు వెళ్లాలని పిలుపునిచ్చారు. దేశం కోసం, ధర్మం కోసం కంకణ బద్ధులై పని చేస్తూ భారత దేశాన్ని విశ్వగురువుగా నిలబెట్టేలా ప్రతీ ఒక్కరూ తమ వంతు కృషి చేయాలనే భావన అందరిలో కలిగించాలని, కలసి పని చేసి ఉదారతను చాటుకోవాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ పదసంచలన్ లో వివిధ గ్రామాల స్వయమ్ సేవకులు పాల్గొన్నారు.

# ఘనంగా 108 అంబులెన్స్ జిల్లా కో ఆర్డినేటర్ రత్నం సాగర్ జన్మదిన వేడుకలు

**మల్దకల్ అక్టోబర్12 (జనంసాక్షి):** మండల కేంద్రంలో 108 అంబులెన్స్ జిల్లా కో ఆర్డినేటర్ రత్నం సాగర్ అలియాస్ రత్నమయ్యజన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. స్థానిక ఎస్ఐ. నందీకర్ కేక్ కటింగ్ చేసి 108 జిల్లా కోఆర్డినేటర్ రత్నం సాగర్ (రత్నమయ్య)కు కేక్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో



ఎస్సై నందీకర్ మాట్లాడుతూసమాజ సేవలో రత్నంసాగర్ ప్రభుత్వ పరంగా 108 అంబులెన్స్ జిల్లా కోఆర్డినేటర్ గా పనిచేస్తూ విధులపరంగా ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సిబ్బంది ద్వారా 108 అంబులెన్సు సేవలు అందిం చడం అభినందనీయమని అన్నారు. రత్నంసాగర్ భవిష్యత్తులో మరెన్నో జన్మది న వేడుకలు జరుపుకోవాలని మనసారా కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ సుధాకర్ ,తిప్పారెడ్డి, కె. రాజశేఖర్, లక్ష్మినారాయణ, రాము, జర్నలిస్టు తిరుమల, ప్రసంగి, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సై చొరవతో రోడ్డుపై గుంతలు పూడ్చివేత

**వెల్దండ అక్టోబర్ 12 (జనంసాక్షి) :** వెల్దండ మండల సమీపంలోని కల్వకుర్తి నుండి హైదరాబాద్ వెళ్లే రోడ్డు మార్గంలో కొట్ర గేట్ చౌరస్తా వద్ద రోడ్డు పూర్తిగా ధ్వంస మైంది దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తరచు జరుగుతున్న రోడ్డు ప్రమాదాల నివారణ కొరకై జిల్లా ఎస్పీ వైభవ్ రఘునాథ్ గైక్వాడ్ ఆదేశాల మేరకు ఆదివారం వెల్దండ ఎస్సై కురుమూర్తి ప్రత్యేక చొరవ తీసుకొని గుంతలు పడిన ప్రదేశం పై కాంక్రీట్ తో గుంతలను పూడ్చివేయడం జరిగిందని ఎస్సై కురుమూర్తి తెలియజేశారు. కొట్ర గ్రామస్తులు, పలువురు వాహనదారులు ఎస్సై కురుమూర్తిని అభినందించారు.

## పూరి గుడిసె దగ్ధం వీధిన పడ్డ కుటుంబం



**తూప్రాన్ అక్టోబర్ 12( జనం సాక్షి):** మండలంలోని వెంకటనాపూర్ గ్రామంలో గొడవెల్లి రాజు చెందిన ఊరి గుడిసె ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదానికి గురై దగ్ధమైంది. ఇంట్లో ఉన్న నిత్యావసర సరుకులతో పాటు బంగారు వెండి వస్తువులు డబ్బు బట్టలు వస్తువులు అన్ని కాలి బూడిద దీంతో రాజు రజిత కుటుంబం రోడ్డు పాలు అయింది. తమ కుటుంబాన్ని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని అధికారులను కోరుతున్నారు. గుడిసె దగ్ధ మవడంతో చుట్టుపక్కల వారు మంటలను ఆర్పేశారు.

## లక్ష్మీ నరసింహస్వామి దర్శించుకున్న భక్తులు



శివ్వంపేట అక్టోబర్ 12 జనంసాక్షి : మండల పరిధిలోని సికింద్లాపూర్ గ్రామ శివారులో స్వయంభుగా వెలిసిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయానికి ఆదివారం ఉమ్మడి జిల్లాలోని ప్రాంతాలతో పాటు జంట నగరాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి దేవాలయంలో స్వామివారి దర్శించుకొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు స్వామి వారికీ అభిషేకం, అర్చన, వ్రత మండపంలో దంపతులు సత్యనారాయణ స్వామి వ్రతాలను పెద్ద సంఖ్యలో ఆచరించారు. అంతకుముందు భక్తులు కోనేరులో పుణ్య స్థానాలు ఆచరించి, కొండపై ఉన్న దేవాలయానికి చేరుకొని అక్కడ కూడా ప్రత్యేక పూజలు చేపట్టారు. క్రింది దేవాలయంలో పూజలు ముగిసిన తర్వాత భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాణా అధికారి శశిధర్, ఆలయ ప్రధాన అర్చకులు ధనుంజయ శర్మ, పూజారి విద్యాకర్చారి, సిబ్బంది నరసింహారెడ్డి లతో పాటు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ ఎంతో భరోసా



శివ్వంపేట అక్టోబర్ 12 జనంసాక్షి: నిరాశ్రయ బాధిత కుటుంబాలకు ఆపద సమయంలో ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో భరోసాను ఇస్తుందని జిల్లా పరిషత్ మాజీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్ అహ్మద్ పేర్కొన్నారు. మండల పరిధిలోని చిన్నగొట్టిముక్ల గ్రామానికి చెందిన హుస్సేన్ కు, స్థానిక శాసన సభ్యురాలు వాకిటి సునీతాలక్ష్మారెడ్డి సహకారంతో 51 వేల చెక్ మంజూరు అయింది. ఈ చెక్కును ఆదివారం మాజీ జడ్పీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్ బాదిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గుద్దేటి బాలమణి నరేందర్, మాజీ ఉప సర్పంచ్ భిక్షపతి రావు, మాజీ ఎంపిటీసీ నర్సింగ్ రావు, బిఆర్ఎస్ నాయకులు పాపయ్య చారీ, సలీమ్, అబ్బాస్, రాములు తదితరులు పాల్గొన్నారు.

## అటెండర్ దహన సంస్కారాలకు రూ.20 వేలు అందించిన రెవెన్యూ సిబ్బంది



నర్వ అక్టోబర్ 12(జనంసాక్షి): నర్వ మండల తాసిల్దార్ కార్యాలయంలో అటెం డర్ గా విధులు నిర్వహిస్తున్న మునిస్వామి శనివారం స్వగ్రామం అయిన పారేవులలో గతకొన్ని రోజులనుండి అనారోగ్య సమస్యతో బాధపడుతూ చనిపోయాడు. ఈయనకు ఒక కుమారుడు కుమార్తె ఉన్నారు. ఈవిషయం తెలుసున్న ఎమ్మార్వో మల్లారెడ్డి,తాసిల్దార్ కార్యాలయం నుండి సీనియర్ అసిస్టెంట్ డి శ్రీశైలంకు మునిస్వామి అంతక్రియలకు ప్రభుత్వం నుండి ఇవ్వాల్సిన 20వేల రూపాయలను చనిపోయిన మునిస్వామి కుటుంబానికి అందించాలని ఆదేశించారు,ఆదివారం రెవిన్యూ సిబ్బంది సొంత గ్రామమైన మక్తల్ మండలం పారేవుల గ్రామానికి వెళ్లి కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రభుత్వం తరఫునవారి కుటుంబ సభ్యులకు20వేల రూపాయలు ఇవ్వడం జరిగినది. ఈ అంతిమ యాత్రలో జిపిఓలు చైర్మెన్లు అటెండర్లు పాల్గొన్నారు.

# క్రీడలతో మానసికోల్లాసం

**బిఆర్ఎస్ జిల్లా నాయకులు మెదక్ నియోజకవర్గ ఇన్చార్జి కంఠరెడ్డి, తిరుపతిరెడ్డి**

శంకరంపేట,అక్టోబర్ 12 జనంసాక్షి : క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని మెదక్ జిల్లా బిఆర్ఎస్ నాయకులు నియోజకవర్గ ఇన్చార్జ్ కంఠరెడ్డి. తిరుపతిరెడ్డి అన్నారు. మెదక్ జిల్లా శంకరంపేట మండలంలోని రుద్రారం గ్రామంలో ఆదివారం ప్రీమియం లీగ్ సీజన్ 5 నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ను బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులతో కలిసి క్రికెట్ ను వీక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని అన్నారు. గ్రామాలలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం అభినందనీయమన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసాన్ని, శారీరక దృఢత్వాన్ని కలిగిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కసిరెడ్డి మాణిక్యం రెడ్డి, మండల రైతు బంధు మాజీ అధ్యక్షులు లక్ష్మారెడ్డి, మాజీ సర్పంచులు



మంచాల.లక్ష్మణ్, కుమార్ గౌడ్,పూలపల్లి. యాదగిరి,శ్రీనివాస్, ప్రభాకర్, కల్వకుంట పిఏసిఎస్ చైర్మన్ అందె. కొండల్ రెడ్డి, నాయకులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

**■ ఏ ఎస్సై ఆంజనేయులు**

నారాయణపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 12:వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని నారాయణపేట ఏ ఎస్సై ఆంజనేయులు అన్నారు.జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశాల మేరకు ఆది వారం నారాయణపేట జిల్లా కేంద్రం సింగారం చౌరస్తాలో నారాయణపేట పోలీసులు




ముమ్మరంగా వాహనాల తనిఖీలు నిర్వహించారు. సరియైన పత్రాలు లేని వాహనాలకు 36 కేసులకు గాను 18,వెలు5వందల రూపాయల జరిమానా విధిం చడం జరిగిందని తెలిపారు. వాహనదారులకు రోడ్డు భద్ర త నియమాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ వాహనదారులు తప్పకుండా రోడ్డు భద్రతా నియమాలు పాటించడం వల్ల ప్రమాదాల తగ్గుతాయని రోడ్డు ప్రమా దాల నివారణకు ప్రతి ఒక్క రూ సహకరించాలని తెలిపా రు. వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు సరైన పత్రాలు కలిగి ఉండాలని తెలిపారు. వాహనాలు నడిపే సమయం లో తప్పకుండా హెల్మెట్, సిట్ బెల్ట్ ధరించాలని తెలిపారు. మితిమీరిన వేగంతో వాహనా లను నడపరాదు అని, రాష్ డ్రైవింగ్ చేయరాదని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, త్రిబుల్ రైడింగ్ చేయరాదు, వాహనాలకు సంబంధించిన ఆర్సి, లైసెన్స్ ఇన్సూరెన్స్ తప్పకుండా కలిగి ఉండాలని సూచించారు. ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియ మాలు పాటించి పోలీసు వారికి సహకరించాలని కోరారు. ప్రజలు అత్యవసర సమయంలో డయల్ 100 కి సమాచారం ఇవ్వాలని కోరారు.

# బీసీల రాజ్యాధికారమే లక్ష్యం కావాలి

**బీసీ కులాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు పాండు యాదవ్**

**జిల్లా అధ్యక్షులుగా జక్కనపల్లి టి. నర్సింహ**

నారాయణపేట జిల్లా ప్రతినిధి అక్టోబరు 12(జనం సాక్షి): బిసి లకు ఎవరి బిక్ష వద్దని రాజ్యాధికారమే లక్ష్యంగా ప్రతి బిసి పనిచేసి అధికారం దక్కించుకోవాలనిబిసి కులాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు పాండు యాదవ్, ఉపాధ్యక్షుడు బొక్క కాశీనాత్ పిలుపునిచ్చారు. ఆదివారం నారాయణపేట లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావే శంలో వారు మాట్లాడుతూ బీసీలకు రాజ్యాధికారమే లక్షంగా బీసీ కులాల ఐక్యవే దిక కార్యాచరణను రూపొం దించుకొని పని చేయాల న్నారు.బీసీలు ఈ అగ్రకుల పాలకులు ఇచ్చే రిజర్వేషన్లపై ఆధారపడకుండా మన ఓటు మనకే మన నాయకత్వానికి వేసుకుని బీసీలను గెలిపిం చుకునే దిశగా బీసీ యువత ను చైతన్యం చేసే దిశగా కార్యాచరణ రూపొందించు కొని ముఖ్యమంత్రి కుర్చీయే లక్ష్యంగా బీసీలు ఏకం కావ లసిన అవసరం ఉందన్నారు. 60 శాతం పైగా ఉన్న బీసీలు స్వతంత్రం వచ్చిన 80 ఏళ్ల నుండి యాచకు




లుగా మిగిలి పోతున్నారని అన్నారు. బీసీ ల ఓటు బీసీ లకే అన్న నినా దంతో రాజ్యాధికారం వైపు బీసీ ప్రజలు ఏకం కావాలని అన్నారు. అనంతరం 11 మంది బేరర్స్ తో కలిపి బీసీ కులాల ఐక్యవేదిక జిల్లా కమిటీనిఎన్నుకున్నారు. నారాయణపేట జిల్లా అధ్యక్షులుగా టి. నర్సింహా ముదిరాజ్ నియ మిస్తూ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకొని వారికి నియామక పత్రం అంద జేశారు. ఈ సమావేశంలో సంధ్యమ్మ, విజయ్ మహేంద్ర, రాష్ట్ర కార్యదర్శులు భీమేష్ ముదిరాజ్, వెంకటేష్, జిల్లా నాయకులు రాములు గౌడ్, ఆంజనేయులు, నర్సింలు , కే. పరుశురాం, వి.తిప్పరాజ్, జి. రామన్ గౌడ్, వి సత్యన్న చారి, కుమ్మరి నరసింహం , వెంకటయ్య చారి, జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్, సంపత్ కుమార్ చిత్రపటలకు పాలభిషేకం

**-ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి రూ 4 లక్షలు అకౌంట్ లో జమ**

మానవపాడు, (జనం సాక్షి ) ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు ఏఐసీసీ కార్యదర్శి డాక్టర్ ఎస్ఏ సంపత్ కుమార్ పాలాభిషేక కార్యక్రమంలో పాల్గొన్న జోగులాంబ గద్వాల జిల్లా డీసీసీ జనరల్ సెక్రెటరీ మహమ్మద్ సిరాజ్.. ఈ సందర్భంగా మానవపాడు మండల పరిధిలోని.. అమరవాయి గ్రామంలో, హమ్మద్ బీ కి ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి నాలుగు లక్షల రూ 4,00,000 రూపాయలు అకౌంట్ లో జమ కావడం జరిగింది అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇల్లు లేని నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు బిల్లు పడడం జరిగినది. డాక్టర్ ఎస్ ఏ సంపత్ కుమార్ ఆదేశాల మేరకు, రాబోయే స్థానిక ఎన్నికల్లో పార్టీ బలోపేతంపై సుదీర్ఘంగా చర్చించడం జరిగినది. ఈ కార్యక్రమంలో లోకేష్ , మోహన్, వినయ, మురళి, తాహెబ్, సిరాజ్ , జహంగీర్ , ప్రసాద్ , రమేష్ , జోహార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజలకు భరోసా సీఎం రిలీఫ్ ఫండ్

**కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ - కేశమల్ల కృష్ణ**

వెల్దండ సెప్టెంబర్ 27 ( జనంసాక్షి ) : అనారోగ్యానికి గురై ఆస్పత్రిలో చికిత్స పొందుతూ నిరుపేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో భరోసా నిస్తుందని కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కేశమల్ల కృష్ణ అన్నారు. వెల్దండ మండల పరిధిలోని పెద్దాపూర్ గ్రామానికి చెందిన కాటిక మనీషా అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాదులో ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన 24,000 వేల చెక్కును బాధితురాలికి పెద్దాపూర్ గ్రామంలో కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కేశ మల్ల కృష్ణ అందజేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మారెడ్డి, జంగయ్య గౌడ్, విజేందర్, రామస్వామి, రాములు, కృష్ణయ్య, బాలయ్య, తిరుపతి నాయక్, సుధాకర్, కొండల్, శివధనస్సు, ఎండి అజార్, అనిల్ కుమార్, రమేష్, మహేష్, కిరణ్, శ్రీను, ప్రశాంత్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధికి హిందీ భాషే సోపానం

## ప్రచార సమితి అధ్యక్షుడు హరీ నారాయణ భట్టడ్



నారాయణపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 1(2జనం సాక్షి ):హిందీ భాష నే అన్ని రంగాల్లో అభివృద్ధి సాధనకు సోపానం అని నారాయణపేట హిందీ ప్రచార సమితి అధ్యక్షుడు హరి నారాయణ భట్టడ్ అన్నారు.ఆదివారం హిందీ ప్రచార సమితి ఆధ్వర్యంలో హిందీ దినోత్సవం సందర్భంగా పాఠశాల,కళాశాల విద్యార్థులకు నిర్వహించిన వివిధ ప్రతిభ పాటవా పోటీలలో గెలుపొంది విద్యార్థులకు హిందీ ప్రచార సమితి అధ్యక్షులు హరి నారాయణ భట్టడ్, హిందీ అసిటెంట్ ప్రొఫెసర్ నర్సింహా రావు కళ్యాణి చేతుల మీదుగా నగదు బహుమతులు అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందీ భాష నేర్చుకుంటే అన్ని రంగాలలో అభివృద్ధి సాధిస్తారు అని తెలిపారు. ఈ భాష దేశ ప్రజలను ఐక్యం చేయుటకు సహాయ పడుతుందని అన్నారు . ప్రతి భారతీయుడు హిందీ భాషని గౌరవిస్తే ప్రపంచంలో కూడా అన్ని దేశాలు గౌరవిస్తాయని తెలిపారు.నేడు హిందీ భాష ప్రపంచ భాషగా గుర్తిపుపోందినది అన్నారు. దేశంలోని అన్ని రాష్ట్రాలలో ఉద్యోగాలు చేయాలంటే ఖచ్చితంగా హిందీ భాషను తప్పకుండా నేర్చుకోవాలని ఇంజనీరింగ్ చేసిన విద్యార్థులు సహితం అంటున్నారని తెలిపారు.ఈ భాష వస్తె వ్యాపార, మీడియా, బ్యాంక్ మరియు అనేక ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలలో ఉద్యోగాలకు ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు.జాతీయ భాష,ప్రభుత్వ భాష అయిన హిందీ భాష ప్రచారం చేయుటకు స్థానిక హిందీ ప్రచార సమితి చేస్తున్న కృషిని అభినందించారు. ప్రతి హిందీ ప్రియులు వారికి సహకరించి హిందీ భాష అభివృద్ధికి తోడ్పడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హిందీ ప్రచార సమితి ప్రధాన కార్యదర్శి అమర్ నాథ్ కాంబ్లే,సహా కార్యదర్శి సుఖ్ దేవ్,ఆత్మరావు ఎడ్కె, విఠల్ రావు, బల్వీర్, రాకేష్, హెచ్.నర్సింహా, రామకృష్ణ, దీపక్ , విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

### 15 నుండి జిల్లాలో గాలికుంటూ

# వ్యాధినివారణ టీకాలు

**–జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ వెంకటేశ్వర్లు.**



గద్వాల నడిగడ్డ,అక్టోబర్ 12 (జనం సాక్షి)

జోగులాంబ గద్వాల జిల్లా ఆయా మండలాల లోని ఆయా గ్రామాలలో ఈనెల 15 నుండి పశువులకు గాలికూంటూ వ్యాధినివారణ టీకాల కార్యక్రమం నిర్వహించబడును అని జోగులాంబ గద్వాల జిల్లా పశుసంవర్ధక శాఖ జిల్లా అధికారి వెంకటేశ్వర్లు అన్నారు. ఈ సందర్భంగా జిల్లా పశువైద్య, పశుసంవర్ధక శాఖాధికారి డాక్టర్ పి. .వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గాలికుంటూ వ్యాధి వచ్చిన పశువులలో నోటిలో,గిట్టల మధ్యలో పుండ్లు కావటం చోంగ కారటం, పశువు మేత తినకపోవటం,జ్వరం ఉండటం వంటి లక్షణాలు కనిపిస్తాయని,ఈ వ్యాధి సోకిన పశువును మంద నుంచి వేరుచేసి చికిత్స అందంచాలని,ప్రతి రోజు నోటిని గిట్టలని పోటాష్యామ్ పర్మాంగానేట్ లోషన్ తో కడగాలని,వ్యాధి సోకిన పశువుకు జొన్న సంకటి,జావా,వంటివి త్రాగిచాలని ఆయన అన్నారు.ఈ వ్యాధి వలన పాలు తగ్గిపోవటం,చూడి పశువులు ఈసుకపోవటం అపుడప్పుడు మరణాలు కూడా సంభవిచటం జరుగుతుందని,గాలి కుంటూ వ్యాధి రాకుండా ముందుగానే టీకాలు వేయించుకోవాలని రైతులను కోరారు.ఈ కార్యక్రమంలో భాగంగా తెల్లపశువులు, గేదెలకు మొత్తం పశువులు గాలి కుంటూ వ్యాధి నివారణ టీకాలు వేయటం జరుగుతుందని పశు పోషకులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన అన్నారు.

### గిరిజన శాఖ ఉపాధ్యాయులు మరియు డైలీ వేజ్ వర్కర్ల

# సమస్యలను పరిష్కరించాలి

**సి ఆర్ టి ల పెండింగ్ వేతనాలు ఇవ్వాలి - సి ఆర్ టి లకు, డైలీ వైజ్ వర్కర్లకు మినిమం ట్యాంక్ ఇవ్వాలి**

**గిరిజన ఆశ్రమ వసతి గృహాల్లో డైట్ బిల్లులు విడుదల చేయాలి - టి డబ్ల్యూ టి యు రాష్ట్ర అధ్యక్షులు జి. రాములు నాయక్**

అచ్చంపేట అక్టోబర్ 12( జనం సాక్షి): గిరిజన ఉపాధ్యాయులు, డైలీ వైజ్ వర్కర్లు కొండకోనల్లో చదువురా ఏజెన్సీ ప్రాంతాల్లో ఎన్నో కష్టాలు నష్టాలకు ఓర్చుకొని గిరిజన విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నారని వారి సమస్యలను అధికారులు దృష్టికి తీసుకెల్లి పరిష్కారం అయ్యేలా చూస్తామని తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జి. రాములు నాగర్ కర్నూలు జిల్లా పర్యటనలో భాగంగా అచ్చంపేట పట్టణంలో జరిగిన సమావేశంలో పాల్గొని ప్రసంగించారు ఈ సందర్భంగా పలువురు గిరిజన ఉపాధ్యాయులు మరియు దినసరి కార్మికులు ఈ సమావేశానికి హాజరై వారి ముందల వారికున్న సమస్యలను ఈ విధంగా తెలియజేశారు. ఈ సందర్భంగా డైలీ వేజ్ వర్కర్ల యొక్క సమస్యలు గత నెల సెప్టెంబర్ 12 నుంచి సమ్మె చేస్తున్న గిరిజన శాఖ అధికారులు పట్టించుకోవడం లేదు గిరిజనా విద్యార్థులకు భోజనం అందించడంలో ఇబ్బందులు ఎదురవుతున్న అధికారులు వారి సమస్యలను పట్టించుకోవడంలేదని తెలియజేశారు అదేవిధంగా సిఆర్టిలో మూడు నెలల పెండింగ్ వేతనాలు విడుదల చేస్తూ నెల వారీగా జీతాలు ఇవ్వాలని కోరడం జరిగినది అదేవిధంగా ఇతర శాఖలో ఇచ్చిన మాదిరిగానే సి ఆర్ టి లకు మినిమం టైం స్కేల్ ఇవ్వాలని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగినది. అదేవిధంగా అర్హులైన సిఆర్టి లకు రెగ్యులరైజేషన్ చేయాలని దానితోపాటే గిరిజన పండిత్ పిటీలను ఇతర శాఖల మాదిరిగానే అప్డేట్ చేయాలని స్కూల్ అసిస్టెంట్లుగా నియమించాలని ఈ సమస్యను కూడా రాష్ట్ర నాయకుల దృష్టికి తీసుకురావడం జరిగింది. దానితోపాటు వెంటనే గిరిజన శాఖలో టీచర్ల పదోన్నతులు బదిలీలు చేపట్టాలని. మరియు గిరిజన ఆశ్రమ పాఠశాలలు వసతి గృహాల్లో ఆహార సరుకుల బిల్లులు ప్రతినెల విడుదల అయ్యేవిధంగా పనిచేయాలని వారి ముందు ఈ సమస్యలను తెలియజేయడం జరిగింది దానితోపాటు నాగర్కర్నూల్ జిల్లా గిరిజన శాఖ అభివృద్ధి అధికారి పరిధిలో ఉన్నటువంటి సమస్యలను తెలియజేయడం జరిగింది. అది ఈ కింది విధంగా ఉన్నాయి జిల్లా విద్యాశాఖ అధికారి విడుదల చేసిన ఉత్తర్వుల ప్రకారం వేసవి సెల్లులో ఎన్నికల విధుల్లో పనిచేసిన ప్రధానోపాధ్యాయులకు గిరిజన ఉపాధ్యాయులకు ఈ ఎల్ లీవులు ఇవ్వాలని సంబంధిత నెలకు ఇవ్వాలని దానితోపాటు ప్రభుత్వం జీవో ప్రకారం మంజూరు చేసిన సిఆర్టి పోస్టులు 74లో ఖాళీగా ఉన్న సి ఆర్ టి లు 15 మాత్రమే నూతనంగా నియమించాలని అదేవిధంగా టీచర్ల సర్వీస్ రెగ్యులరైజేషన్ వెంటనే చేయాలని దానితోపాటు టీచర్ల పెండింగ్ సర్వీస్ బుక్కులను పూర్తి చేయాలని పెండింగ్ అన్వేలన్స్ వెరిఫికేషన్ పెండింగ్ ఎంట్రీలు చేయాలని. మరియు జిల్లా క్యాడర్ టీచర్లు పోస్టులకు సీనారిటీ లిస్టు వెంటనే ఫైనల్ చేయాలని. ఏ సమస్యలను రాష్ట్ర నాయకత్వానికి తెలియజేయగా ఈ సమస్యలపై స్పందిస్తూ రాష్ట్ర అధ్యక్షులు జే రాములు నాయక్ సానుకూలంగా అధికారుల దృష్టికి తీసుకెల్లి పరిష్కారం అయ్యేందుకు ఉన్నంత అధికారులతో రాష్ట్ర సంఘం ద్వారా వారి దృష్టికి తీసుకెళ్తానని తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో టి డబ్ల్యూ టి యు జిల్లా అధ్యక్షులు ఎం లింగస్వామి ప్రధాన కార్యదర్శి ఈ రామ్ లాల్ కోశాధికారి పాండు నాయక్ నరేష్ శంకర్ తిరుపతయ్య సి ఆర్ టి లు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బయన్న, కోశాధికారి చంద్రశేఖర్, డైలీ వర్కర్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సురేందర్ రాష్ట్ర నాయకులు భరత్ తదితరులు పాల్గొన్నారు.



# కర్ణాటక ఎమ్మెల్సీని కలిసిన..



మక్తల్, అక్టోబర్ 12 (జనంసాక్షి) కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధిరామయ్య తనయుడు కర్ణాటక రాష్ట్ర ఎమ్మెల్సీ యతేంద్రను ఆదివారం మక్తల్‌లో మదాసి కురువ సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. కర్ణాటక రాష్ట్రంలో రాయిచూర్ జిల్లాలో అధికారిక కార్యక్రమంలో పాల్గొని హైదరాబాద్‌కు బయలుదేరుతున్న సందర్భంగా మక్తల్ నియోజకవర్గ కేంద్రం మీదుగా వెళ్తున్న యతేంద్రను మక్తల్ తాలూకా మదాసి కురువ సంఘం జిల్లా అధ్యక్షుడు గంజి శరణప్ప ఆధ్వర్యంలో సంఘం సభ్యులు నాగరాజు, కే శ్రీనివాస్ టీచర్ లు ఎమ్మెల్సీని కలిసి తమను తాము పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా సంఘం బలోపేతం కోసం తాము చేస్తున్న కృషి గురించి యతేంద్రకు వారు వివరించారు. కర్ణాటక రాష్ట్ర ఎమ్మెల్సీ యతేంద్రను కలిసిన వారిలో ఓబులాపురం అంజప్ప, నారాయణపేట కురువ హమంతు, ఎల్లా లింగ, యుగేంద్ర, మక్తల్ కురవ లింగం, వినోద్ కుమార్, రంగప్ప, పులిమామిడి గజలప్ప తదితర కులసంఘం నాయకులు ఉన్నారు.

# అధికారులపై చర్యలు తీసుకోవాలి

**వార్షికోత్సవ సభలో రాష్ట్ర అధ్యక్షుడు వెంకటేష్**

నారాయణపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 12(జనం సాక్షి): సమాచార హక్కు చట్టాన్ని నిర్లక్ష్యం చేస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు వెంకటేష్ ముదిరాజ్ డిమాండ్ చేశా రు.ఆదివారం నారాయణపే ట జిల్లా కేంద్రంలోని అంబేద్క ర్ భవన్ లో సమాచార హక్కు చట్టం -2005 , 20వ వార్షికోత్సవం సందర్భంగా సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ నారాయ ణపేట జిల్లా అధ్యక్షులు పంతిగి చిన్నయ్య ఆధ్వర్యం లో నిర్వహించారు.ఈ సమా వేశానికి ముఖ్యఅతిథిగా సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎలిగండ్ల వెంకటేష్ ముదిరాజ్ పాల్గొని మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం-2005 ,అక్టోబర్ 12న అమలు లోకి వచ్చి 20 సంవత్సరాలు పూర్తి చేసుకు న్న సందర్భంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా ల్లో వార్షికోత్సవాలు నిర్వహి స్తున్నమని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సమాచార హక్కు చట్టాన్ని అధికారికంగా నిర్వ హించాలని చెప్పినప్పటికీ వివిధ జిల్లాలో అధికారులు నిర్లక్ష్యం చేస్తూ,ఆర్టీఐ గురించి అవగాహన కల్పించలేక పోతున్నారని ఆరోపించారు. అవినీతిని నిర్మూలించకుండా పోయింద ని విమర్శించారు.ఈ సమావే శంలో లీగల్ అడ్వైజర్ లక్ష్మీ నారాయణ,జిల్లా ఇంచార్జీ ఎడ్ల కుర్మయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, జిల్లా సభ్యులు గజలప్ప,జిల్లాసలహాదారుజిందప్ప,నారాయణపేట అసెంబ్లీ ఇంచార్జీ గణేష్, అసెంబ్లీ సభ్యులు సంధ కృష్ణ, మాణిక్యాల రమేష్, మండల అధ్యక్షులు వెంకటయ్య, బ్రహ్మయ్య, మురళి, రాము,రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.